రాగం : తాళం : గానం :

రచన : వారణాసి నాగలక్ష్మి సంగీతం : కె. రామాచారి

# 41. నీలికొండ

ప || నీలికొండ మాటునుంచి తొంగిచూసే పసిడి బొమ్మ వేకువమ్మ
మామిడమ్మ కొంగుచాటు కూతకూసే ముద్దుగుమ్మే కోకిలమ్మ
వేకువమ్మా వేకువమ్మా కోకిలమ్మా కోకిలమ్మా || నీలికొండ ||

చ ||1 ఉరుకులా పరుగులా సెలయేరు పరువాన ఊగేను వరిపైరు
ఆరవేసె పచ్చచీర పచ్చికమ్మ పండగే చేసింది ప్రకృతమ్మ
తొంగి తొంగి చూసింది పసిడి బొమ్మ
కుహు కుహు కూసింది కోకిలమ్మ || నీలికొండ ||

చ ||2 పరవళ్ళు తొక్కింది గాలిజోరు పరవశించి పోయింది పల్లెకారు
రంగుల్లో మెరిసింది సంధ్యా సమయం కలకలా రావాల సుప్రభాతం
తొంగి తొంగి చూసింది పసిడి బొమ్మ
కుహు కుహు కూసింది కోకిలమ్మ || నీలికొండ ||

LITTLE MUSICIANS ACADEMY